# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

మడకశిర టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త



ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసిన సెబ్ సిఐ భార్గవ్‌రెడ్డి

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని సెబ్ సిఐ భార్గవర్ రెడ్డి సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మడకశిర మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయితీ గంటలపల్లి గ్రామం నుంచి కల్లుమర్రికి ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న విషయం తెలుసుకున్న సెబ్ పోలీసులు గంతలపల్లి గ్రామానికి చెందిన 3 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తుండగా ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని సెబ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ఒక ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు సీఐ భార్గవ్‌రెడ్డి తెలిపారు.

# కోడిపల్లిలో వై ఏపి నీడ్స్ జగన్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి, కన్వీనర్లు

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త



జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

కోడిపల్లి పంచాయితీలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి, కన్వీనర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారని, సంక్షేమం, అభివృద్ధిని చూసి మరోసారి జ గన్‌ను ఆశీర్వదించాలని వారు కోరారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే అభివృద్ధిలో, సంక్షేమంలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి బోర్డును సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోషియల్ మీడియా మండల కన్వీనర్ నారాయణ, సర్పంచు రామకృష్ణప్ప, కొమరేపల్లి ఎంపిటిసి బసవరాజు, తిమ్మరాయప్ప, హనుమంతరాయప్ప, సత్యప్ప, గిరీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఓ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి వేణు, అగ్రికల్చర్ అసిస్టెంట్ వసంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోరం లేక వాయిదా పడిన బడ్జెట్ సమావేశం

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త



మున్సిపల్ సమావేశం జరుగుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో 2023-24 వార్షిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశం వాయిదా పడింది. మంగళవారం చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# త్వరలో మండలంలో రజక సంఘం కమిటీ వేస్తాం..

## - రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలో రజక సంఘం కమిటీ త్వరలో వేస్తామని, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాపనపల్లి శివప్ప అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలంలో న్యామద్దెల గ్రామంలో రజకుల, ముఖ్యనాయకులతో కలిసి సమావేశ పరిచి చర్చించారు. త్వరలోనే రజకుల విజ్ఞప్తి మేరకు మండలంలో ప్రజలకు రజకుల కమిటీ ఏర్పాటు చేసి వారివారి హక్కులకు సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగులనాగరాజు, సో మందేపల్లి అధ్యక్షులు సి.లక్ష్మినారాయణ, కార్యదర్శి సి.తిమ్మయ్య, స్థానిక నాయకులు రామాంజినేయులు, ఆనంద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే 133వ వర్ధంతి వేడుకలు

## - మహాత్మజ్యోతిపూలే ఆశయాలను నెరవేరుద్దాం

## - అంబేద్కర్ ఉత్సవ సొసైటీ సభ్యులు..

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి అంబేద్కర్ ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతి బా పూలే 133వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ ఉత్సవ సొసైటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి అలాగే డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మహాత్మజ్యోతిబాపూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.



మాట్లాడుతున్న నాయకులు

ఈ సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. సామాజిక సంస్కరణ కర్త, సామాజిక విప్లవకారుడు, ఆధునిక భారత చరిత్రతో మహాత్మునిగా బిరుదు పొందిన, భారతీయ సామాజిక పునరుద్ధరణ, సాంస్కృతిక పునరుద్ధరణ, ఉద్యమానికి పితామహునిగా చరిత్ర పుటల కెక్కిన మమాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను నెరవేర్పు దిశగా యువతీ, యువకులు ముందుకు సాగాలని అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ సలహాదారుడు న్యామద్దెల ఆటో ముత్యాలప్ప, 2వ ఉపాధ్యక్షుడు దామాజిపల్లి గంగాధర, ప్రధాన కార్యదర్శి దామాజి పల్లి సివి.ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎరికల శంకర్, ట్రెజరర్ రాచెర్ల రామకృష్ణ, ఇసి సభ్యులు జె.మురళీ, అలాగే చెన్నేకొత్తపల్లి బిసి హాస్టల్ వార్డెన్ నారాయణస్వామి, టింబక్ట్ మంద ఓబుళపతి, చెన్నేకొత్తపల్లి జి.ఓబుళపతి, వెంకటంపల్లి సుబ్బరాయుడు, టిఎ.పెయింటర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్‌లు లేకుండా సంచరిస్తున్న 33 ఆటోలు సీజ్



డాక్యుమెంట్లు లేకుండా సంచరిస్తున్న ఆటోలను ఆర్టీఓ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తనిఖీ జరిపి సీజ్ చేసినప్పటి దృశ్యం

బళ్లారి, నవంబర్28, ప్రభాతవార్త;

బళ్లారి నగరంలో ఎటువంటి దాఖలాలు లేకుండా సంచరిస్తున్న ఆటోలపై సిటీ ట్రాఫిక్ పోలీసులు, ఆర్‌టీఓ అధికారులు సంయుక్తంగా తనిఖీ కార్యాచరణ చేపట్టి 33 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఆటోలు నడుపుతున్న డ్రైవర్ల నుంచి ఆటోలకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్సు రెన్యూవల్ తదితర వాహన దాఖలాలను పరిశీలించి దాఖలాలు లేని ఆటోలను స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా సంచరించే ఆటోలు, ఇతర వాహనాలు కూడా తనిఖీలో పట్టుబడితే సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నగరంలో సంచరిస్తున్న ఆటో డ్రైవర్‌లు, యజమానులు తమ ఆటోలకు సంబంధించి ఆర్.సి.లు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తదితర వాహనాల దాఖలాలకు సంబంధించి జిరాక్స్ కాపీలు దగ్గర పెట్టుకొని ఆటోలను నడపాలని, తనిఖీ సందర్భంలో అడిగిన పోలీసు సిబ్బందికి వాటిని చూపించాలని, లేదా బళ్లారి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి దాఖలాలకు సంబంధించి జిరాక్స్ సెట్‌ను అందజేయాలని, సార్వజనికులకు ఇబ్బంది కలిగించే వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా నిర్ణీత స్థలాల్లో పార్కింగ్ చేసేందుకు వీలుగా త్వరలో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు, ట్రాఫిక్ నియమ, నిబంధనలు ఉల్లంఘించే ఆటో యజమానులు, ఆటో డ్రైవర్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఇరిగేపల్లి సమీపంలో ఓమిని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో గంగప్ప అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో హుటా హుటిన అతనిని తుమకూరు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందింది. ఎస్ఐ లావణ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గురైన వాహనాలను స్టేషన్‌కు తరలించారు.

# విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మిన వ్యక్తి పూలే

శెట్టూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న ఆర్డిటి సిబ్బంది

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆర్డిటి సిడిసి ఎంపిబంసల్ల పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా వారు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ సిటిటి, సిడిసి నారాయణ, సిఎం వన్నూరప్ప, మహాదేవ, రాము, సిద్ధ లింగమ్మ, నాగరాజు, శివన్న, మధు,ప్రమోద్, వెంకటేషులు, శిల్ప, మౌనిక, విద్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావు లేకుండా పథకాలు అందిస్తున్న వైసీపీ

గుమ్మఘట్ట, నవంబర్ 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్‌గౌని లక్ష్మికాంతరెడ్డి

ఎన్నికల ముందు ఏప హామీలు ఇచ్చారో అవన్నీ దిగ్విజయంగా అమలు చేస్తూ అర్హులైన వారందరికీ అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మికాంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగసముద్రం గ్రామంలో మళ్లీ జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్‌గౌని లక్ష్మికాంతరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ/వార్డు సచివాలయాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, విద్యాలయాలలో నాడునేడు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ స్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, ఈఓఆర్డి సురేష్‌బాబు, బేలోడు రామాంజినేయులు, రైతు సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు కెఎం రాజు, సచివాలయ కన్వీనర్ వన్నూరుస్వామి, హనుమంతు, వైఎస్‌ఆర్‌సిపి కుటుంబ సభ్యులు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లా గ్రాండ్ ప్రీ క్రిస్మస్‌కు ఆహ్వానం

గుమ్మఘట్ట, నవంబర్ 28 ప్రభాతవార్త

డిసెంబర్ 15న అనంతపురం జిల్లాలో జరగబోయే గ్రాండ ప్రీ క్రిస్మస్‌కు జిల్లా పాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు మంగళవారం రాష్ట్ర విప్ కాపు రామచంద్రారెడ్డికు ఆహ్వానం అందించారు. అనంతరం పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆ ధ్వర్యంలో గ్రాండ్ ప్రీ క్రిస్మస్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. విప్‌కాపు రామ్చంద్రారెడ్డి తప్పకుండా హాజరవుతారని విప్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రస మ ంత్రి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మ ంత్రి ఉషాశ్రీ చరణ్, విప్ కాపు రామచంద్రారెడ్డిలు పాల్గొంటారని ఉపాధ్యక్షులు మార్కు, కళ్యాణదుర్గం పాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు చల్లా కిశోర్ చౌదరి, రాయదుర్గం పాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు వి.వీరేష్, ఇన్‌చార్జ్ హరికృష్ణ తెలిపారు.



విప్‌కాపు రామచంద్రారెడ్డికి ఆహ్వానం పత్రిక అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు

# వ్యవసాయశాఖ మంత్రి చలువరాయస్వామిచే సండూరు తాలూకాలో కరవు పరిశీలన



సండూరు తాలూకాలో కరువు పరిశీలన చేస్తూ నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి చలువరాయస్వామి

బళ్లారి, నవంబర్28, ప్రభాతవార్త;

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి మంగళవారంనాడు బళ్లారి జిల్లా సండూరు తాలూకాలో వివిధ కరవుపీడిత ప్రాంతాలను సందర్శించి పరిశీలించి, రైతులు నష్టపోయిన పంట వివరాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. సండూరు తాలూకాలోని కొండాలు, రాజాపుర గ్రామాల్లో రైతులు పండించిన పత్తి, కొర్ర, శనగ, సజ్జ పంటలు పరిశీలించారు. తొలకరి వర్షాలకు వేసుకున్న పంటలు ఆ తర్వాత వర్షాలు రాకపోవడంతో ఎండిపోయిన పంటలు మిగిలాయని, దీంతో తమకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని మంత్రితో వాపోయారు. వందలాది మంది రైతులు మంత్రి దగ్గరకు వచ్చి తాము వేసుకున్న పంటలకు సంబంధించి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి పత్రాలను అందజేయడం కనిపించింది. రైతుల నుంచి సమస్యలు ఆలకించిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వం నియమాలు అనుసరించి కరవు పరిహారం విడుదల చేస్తుందని, అదేవిధంగా పంటలబీమా కంతు చెల్లించిన వారికి కూడా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులందరూ తమ భూములకు సంబంధించి అన్ని ఆర్‌టీసీలను ఫ్రూట్ ఐడీలో నమోదు చేస్తేనే పూర్తిస్థాయిలో పరిహారం లభిస్తుందని చెప్పారు. రైతులు తమకు సంబంధించిన అన్ని భూముల ఆర్‌టీసీలను ఫ్రూట్స్ ఐడీ పరిధిలోకి చేర్చాలని చెప్పారు. రైతులకు ఎటువంటి పరిస్థితిలో అన్యాయం జరగదని, స్పష్టమైన పంట సమీక్ష జరిపి రైతులకు పరిహారం అందేలా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ప్రతి సంవత్సరం రైతులు పంటలబీమా చేయించాలి. ఇప్పటివరకు కేవలం 2 శాతం మాత్రమే బీమా చేయించారు. పంటలహానీ సందర్భంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పరిహార ధనం మీ ఖాతాలకు నేరుగా వేస్తారని రైతులకు వివరించారు. ఇదే సందర్భంలో హాజరైన సండూరు ఎమ్మెల్యే తుకారామ్, తాలూకాలో కరవు పరిస్థితి, నష్టం అంచనా వివరాలు మంత్రి చలువరాయస్వామికి తెలిపారు. బళ్లారి జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, బళ్లారి కృషిశాఖ జాయింట్ డైరెక్టర్ మల్లికార్జున, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాటకీయ పరిణామాలతో రద్దు అయిన మేయర్ ఎన్నికలు

## - ఎన్నికలు జరిపే ప్రాంతీయ కమిషనర్ రాని కారణంగా ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన ఏడీసీ మహ్మద్‌జుబేరా....

## - కాంగ్రెస్‌లో తలెత్తిన భిన్నస్వరం...



బళ్లారి మేయర్ ఎన్నికలకు సంబంధించి పాలికె కార్యాలయంలో ఎన్నికల అధికారిగా పాల్గొన్న అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా

బళ్లారి, నవంబర్23, ప్రభాతవార్త;

రాజకీయ, నాటకీయ పరిణామాలతో మంగళవారం జరగాల్సిన బళ్లారి మేయర్ ఎన్నికలు రద్దు అయ్యింది. ఎన్నికలు నిర్వహించే కలబుర్గి ప్రాంతీయ కమిషనర్ రాక ఆలస్యం కావడంతో అనివార్య కారణాల వల్ల ప్రాంతీయ



కమిషనర్ సూచన మేరకు మేయర్ ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఏడీసీ మహ్మద్‌జుబేరా ప్రకటించారు. ఉదయం 9 గంటల నుంచి 10;30 గంటల వరకు మేయర్ స్థానం కోసం పోటీ చేస్తూ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. కాంగ్రెస్ నుంచి 38వ వార్డు సభ్యుడు వి.కుబేర, 31వ వార్డుకు చెందిన శ్వేత, బీజేపీ 1వ వార్డు సభ్యుడు హనుమంత గుడిగంటి, 35వ వార్డు ఇండిపెండెంగ్‌గా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాసులు మించు తమ నామినేషన్లను దాఖలు చేశారు. నగరపాలికెలో 39 మంది కార్పొరేటర్లు, ఐదుగురు ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు 44 మంది మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారు. మంగళవారంనాడు ఎన్నికలు జరిగే సమయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మరికొందరు సభ్యులు హాజరుకాలేదు. 39 మంది సభ్యుల్లో 21 మంది కాంగ్రెస్, 13 మంది బీజేపీ, ఐదుగురు ఇండిపెండెట్ సభ్యులు ఉన్నారు. అంతా స క్రమంగా ఉంటే మేయర్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేది. అయితే రూరల్‌క్షేత్రం ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తన క్షేత్రం పరిధిలో గల 31వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సోము భార్య శ్వేత పేరును ఎంపిక చేయాలని, తన మద్దతు సభ్యులకు సూచించినట్లు తెలిసింది. అయితే సిటీ ఎమ్మెల్యే భరత్‌రెడ్డి మద్దతుదారుడైన శ్రీనివాసులుమించు 13 మంది సభ్యుల మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. ఆ వెంటనే ఆయన సోదరుడు వి.కుబేర సైతం మేయర్ స్థానానికి పోటీ చేస్తూ నామినేషన్ దాఖలు చేశారు. సభ్యులకు ఎవరిని ఎన్నుకోవాలన్న విషయమై స్పష్టమైన సందేశం నాయకులు, పార్టీ నుంచి రాని కారణంగా గందరగోళం నెలకొంది. సభ్యులు కొందరు నామినేషన్లు దాఖలు చేసినా అభ్యర్థుల వెంట కొంతసేపు ఇటు, కొంతసేపు అటు చేరి మద్దతు ప్రకటించే ప్రయత్నం చేశారు. దీంతో కొంతసేపు అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలకు సభ జరిగేందుకు మధ్యాహ్నం 12;30 గంటలు సమయాన్ని పాలికె సభ్యులకు తెలిపారు. ఆ ప్రకారం బీజేపీ సభ్యులు, శ్రీనివాసులు మించును మద్దతు తెలిపే సభ్యులు ఎన్నికలు జరిగే సభా భవనంలోకి వచ్చి కూర్చొన్నారు. అయితే 1;30 గంటలైనా ఎన్నికల ప్రక్రియ జరపాల్సిన ప్రాంతీయ కమిషనర్ క్రిష్ణబాజ్‌పేయి రాని కారణంగా సభ నుంచి బయటకు వచ్చిన బీజేపీ సభ్యులు కె.హనుమంతప్ప, ప్రతిపక్ష నాయకుడు ఇబ్రహీంబాబులు మేయర్ ఎన్నికలు నిర్ణయించిన సమయం ప్రకారం జరగాలని, ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అభ్యంతరం తెలుపుతూ మీడియాతో ఆరోపణలు చేశారు. కొంతసేపటికీ ఏడీసీ మంజునాథ్ కలబుర్గి నుంచి రావాల్సిన ప్రాంతీయ కమిషనర్ క్రిష్ణబాజ్‌పేయి ప్రయాణిస్తున్న కారు మార్గమధ్యలో ఆగిపోయినందున ఎన్నికల సమయానికి హాజరుకాలేదని, దీంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు, మరో తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపి, ఎన్నికల ప్రక్రియను రద్దు చేశారు. దీంతో జిల్లా మంత్రి నాగేంద్ర, స్థానిక ఎమ్మెల్యే భరతరెడ్డిల మధ్య మేయర్ ఎంపికపై ఒక నిర్ణయానికి రాకపోవడం తమ మద్దతుదారులే మేయర్ కావాలన్న పట్టుదలతో ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిసింది.

# మైనర్‌బాలికపై అత్యాచార యత్నం కేసులో ముద్దాయికి జైలు శిక్ష

పుట్టపర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త

బుక్కపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 మార్చి 6వ తేదిన ఓ మైనర్‌బాలికపై అత్యాచార యత్నం చేసిన బెస్త మహేష్ (29) అనే ముద్దాయికి మూడు సంవత్సరాల జైలు శిక్ష రూ.500ల జరిమాన విధిస్తూ ఫోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు ఇచ్చినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి తెలియజేశారు. ఆరోజు రాత్రి బర్రిలు తీసుకురావడానికి వెళ్ళిన మైనర్‌బాలికను పట్టుకొని ప్రక్కకు లాగి ఎదపై చేతులు వేసి అత్యాచార యత్నం చేయడంతో ఆ బాలిక గట్టిగా కేకలు పెట్టగా బెస్తమహేష్ అక్కడి నుండి పరారయ్యాడని, దీంతో మైనర్‌బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అప్పటి బుక్కపట్నం స్టేషన్ ఎస్ఐ నరేంద్రభూతి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని, ఎస్‌పిఎల్ పిపి విద్యావతి ప్రాసిక్యూషన్ తరపున వాదించగా, 8 మంది సాక్షులను విచారించిన ఫోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి నిందితుడికి జైలుశిక్ష జరిమాన విధిచడంతో పాటు బాలికకు రూ.1 లక్ష రూపాయలు పరిహారంగా చెల్లించాలని తీర్పుఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిందితుడికి శిక్షపడేందుకు సాక్షులను హాజరుపరచి తనవంతు కృషి చేసిన ఎస్ఐ నరసింహుడు, కోర్టు హెడ్‌కానిస్టేబుల్-145 శివయ్యలను ఎస్‌పి అభినందించారు.

# సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే

## - డిఆర్ఓ కొండయ్య

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 28, ప్రభాతవార్తప్రతినిధి:



జ్యోతిభా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఆర్ఓ, తదితర అధికారులు

సమసమాజ స్థాపనలో భాగంగా అట్టడుగు వర్గాల ప్రజల కోసం, మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి, విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని శ్రీసత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య కొనియాడారు. మంగళవారం మహాత్మజ్యోతి రావు పూలే 133వ వర్ధంతని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్ హాలు నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా డిఆర్ఓ మాట్లాడుతూ, స్త్రీఅభివృద్ధి, బాలికల విద్య, కుల వ్యవస్థను వ్యతిరేకించారని, అంటరాని వారి విముక్తికి నిరంతర కృషి చ . ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జ్యోతిభా పూలే వర్ధంతిని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ మరియు సాధికారత శాఖ అధికారి రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలను నిలువరించండి

కొత్తచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త



సిఐకి వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

మండల పరిధిలోని కొత్తదేవరపల్లి, పాతదేవరపల్లి, మరుకుంటపల్లి గ్రామాలలో సోమవారం రాత్రి వ్యవసాయ బోరు బావుల వద్ద మోటార్లు, కేబుల్ వైర్లను దొంగలు అపహరించడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయం నందు కొత్తచెరువు సిఐ రాగిరి రామయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, 12 మంది రైతులకు చెందిన దాదాపు 360 మీటర్ల కేబుల్ వైరు చోరీకి గురైందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి వరుస దొంగతనాల కారణంగా వేసిన పంటలు సైతం ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని, దొంగలను త్వరగా పట్టుకొని తమను ఆదుకోవాలని రైతులు పోతిరెడ్డి, అంజన్ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణస్వామి, చిన్నపోతిరెడ్డి తదితర రైతులు విజ్ఞప్తి చేశారు.

# అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు పూలే కృషి అజామరం

## -వజ్రకరూరు బీసీ బాలుర వసతిగృహంలో ఘనంగా 133వ వర్ధంతి

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



వజ్రకరూరు బీసీ బాలుర వసతిగృహంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి అజరామరమని హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు గ్రహిత ఎం.పి.మల్లికార్జున అన్నారు. పూలే 133 వర్ధంతి సందర్భంగా మంగళవారం వజ్రకరూరులోని బీసీ బాలుర హాస్టల్‌లో వారు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారన్నారు. పూలే 1873 సెప్టెంబర్ 24న తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని పిలుపునిచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది క్రాంతి, మహబూబ్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీండ్లపల్లి మల్లికార్జునకు రక్తదాత పురస్కారం

## -గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రదానం

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



ఎమ్మెల్యే చేతుల మీదుగా పురస్కారం అందుకొంటున్న యం.మల్లికార్జున

జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వజ్రకరూరుకు చెందిన మీండ్లపల్లి మల్లికార్జున రక్తదాత పురస్కారం అందుకున్నారు. గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంకు మొదటి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రక్తదాతలకు పురస్కారాల ప్రధానం కార్యక్రమం జరుగగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భవానితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాత మీండ్లపల్లి మల్లికార్జునకు జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్‌తో కలిసి షాలువాకప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదాతలు ప్రాణదాతలన్నారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 28-11-2023 PM 10:27 Page 1



## తొలగించేందుకు నోటీసులు పంపిన ఓటర్ల వివరాలు ఇవ్వండి

**- ఆర్‌డిఓకు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు**

ధర్మవరం టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త



ఆర్‌డిఓకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు నోటీసులు పంపిన ఓటర్ల వివరాలను పూర్తి సమాచారంతో ఇవ్వాలని గోనుగుంట్ల వర్గీయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం ఆర్‌డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా ఫారం-7 ఆధారంగా ఓట్లను తొలగించేందుకు పంపిన నోటీసుల విషయంపై వారు వివరణ కోరారు. నోటీసులు పంపిన ఓటర్ల ఇంటినంబరు, తండ్రి/భర్త, ఓటరు సీరియల్ నంబరు. ఎపిక్ నంబరుతో పూర్తి సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఎలాంటి వివరాలు లేకుండా చేర్పులు,మార్పులు, తొలగింపుల జాబితాలను అధికారులు ఇచ్చారని వారు ఆర్‌డిఓదృష్టికితెచ్చారు. దీంతో అధికారులచర్యలపై అయోమయం నెలకుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌డిఓ చొరవచూపి తాము కోరిన విధంగా సమాచారం ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డిష్‌రాజు, రూరల్ అధ్యక్షుడు అరవందరెడ్డి, దుస్సా కృష్ణ, రాప్తాటి రాము, గొట్లూరు చంద్ర, తుంపర్తి పరమేష్, రహీం, బాబ, దస్తగిరి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

**పూలే సేవలు అజరామరం:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతీరావు పూలే చేసిన కృషి అజరామరమని బిజెపి నాయకులు అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం వారు స్థానిక కళాశాల సర్కిల్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే వ్యవస్థ బాగుపడుతుందన్న పూలే ఆశయం శ్లాఘనీయమన్నారు. పలు ఆటుపోట్లకు గురై బడుగుబలహీన వర్గాలలో విద్యాభివృద్ధికి పూలే దంపతులు పాటుపడ్డారని తెలిపారు. పూలే ఆశయాలను అనుసరిస్తే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, నారాయణస్వామి, తుంపర్తిపరమేష్, గొట్లూరు చంద్ర, దుస్సా కృష్ణ, రాప్తాటి రాము,రహీం, బాబ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ నమ్మించి మోసం చేశారు.. మీ భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ

మడకశిర టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త



మహిళలకు టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

పట్టణంలోని శివపురం 3, 8 వార్డులలో రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలిసి బాబు గ్యారెంటీ భవిష్యత్‌కు గ్యారంటీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వంపై టిడిపి నేతలు పలు ఆరోపణలు చేశారు. బాబు గ్యారెంటీ ఇది భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మహిళలతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి అమ్మఒడి పేరుతో కుటుంబంలోని ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని తల్లి, భార్య, చెల్లి ద్వారా ప్రజలను నమ్మించి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌మూర్తి, పట్టణ మండల కన్వీనర్లు మ నోహర్, లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, డాక్టర్ కృష్ణమూర్తి, రవీంద్రారెడ్డి, గోవిందప్ప, బేగార్లపల్లి రవి, నల్లమలప్ప, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఓబన్న, మార్కెట్‌బాబు, శంకర్, కౌన్సిలర్ ఉమాశంకర్, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మాజీ కోఆప్షన్ మెంబర్స్ సన్నిరప , జనసేన నాయకులు శివాజీ, యశ్వంత్ మహిళలు పాల్గొన్నారు.

## నెట్ వర్క్‌లేక ఫోన్లు పనిచేయక పాట్లు..

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త

అగళి మండలంలోని దాసేగౌడన హల్లి, పూలపల్లి, గంగవరంపల్లి తదితర గ్రామాల్లో ఫోన్‌లో నెట్ వర్క్‌లేక ఫోన్లు పని చేయక రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నా తమ గోడును పట్టించుకోవడం లేదని ఆ యా గ్రామస్తులు అంటున్నారు. బిఎస్ఎన్ఎల్, జిఓ, ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా ఇలా ఏ ఫోన్ నెట్ వర్క్ అయినా ఇక్కడ పని చేయదని, ముఖ్యమైన సమాచారాన్ని చేరవేయాలన్న, సమస్యలను, ఇబ్బందులను, కష్టాలను తెలపడానికి, సమాచారం ఇవ్వడానికి నెట్‌వర్క్ లేక పోవడంతో సమాచారం ఇవ్వడానికి గ్రామస్తులు ఇబ్బంది పడుతూ ఆగ్రహం వ్యక్తం చేశ్రూరు. నెట్‌వర్క్ లేక ట్యాబ్‌లు పనిచేయక, ఫోన్లు పని చేయగా, అటు బియ్యం తీసుకోవడంలో కానీ, పెన్షన్ తీసుకోవడంలో కానీ, అమ్మఒడి, ఇలా బ్యాంక్ కరస్పాండెంట్ల ద్వారా అత్యవసర సమయంలో డబ్బులు తీసుకోవాలంటే నెట్‌వర్క్ పని చేయడం లేదని, వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఫోన్ ఉంటేనే పని ఇలాంటి సాంకేతిక అభివృద్ధి చెందిన తరుణంలో సైతం గ్రామాల్లో నెట్‌వర్క్ లేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, తమ మూడు గ్రామలకు నెట్‌వర్క్ వచ్చే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఘనంగా కార్తీక మంగళవారం పూజలు

అగళి, నవంబర్ 28 ప్రభాతవార్త



కార్తిక మంగళవారాన్ని పురస్కరించుకుని రత్నగిరిలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవిని వివిధ రకాల పూలతో అలంకరించారు. మంగళవారం రోజు మహాలక్ష్మికి ప్రీతికరమైన రోజు కావున , సదరు రో జు పూజల్లో పాల్గొంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. వసంతాచారి ఆధ్వర్యంలో హాజరైన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మంగళవారం రో జు శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్య పూజలు కూడా ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి, వల్లిదేవి విగ్రహాలను వివిధ రకాల పూలతో అలంకరించారు. స్వామి నిష్టతో తెల్లవారు జామునుంచి అభిషేకం, పూజ, మంగళహారతి అయ్యే వరకు పచ్చి నీళు కూడా ముట్టుకోక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. సుబ్రహ్మణ్య స్వామికి వివాహాలు కాని వారు దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు, ఇంటిలో ఆర్థిక పరిస్థితి బాగోలేనివారు, సమస్యలు ఎదుర్కొంటున్నవారు ప్రత్యేక పూజలు నిష్టతో నిర్వహిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌ఓ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ధర్మవరం,నవంబర్ 28,ప్రభాతవార్త: నియోజకవర్గంలో బత్తపల్లి మండల రెగ్యులర్ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మవరం ఇంచార్జ్ తహశీల్దార్ యోగేశ్వరి దేవికి ధర్మవరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నడుమ కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఈశ్వరయ్య,రువెన్యూ ఇన్స్‌పెక్టర్ రమాదేవి,విఆర్‌ఓలు యోగేశ్వర్‌రెడ్డి,బాస్కర్,విష్ణు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను ఆశీర్వదించండంటూ పల్లె బాట పట్టిన సుధాకర్

మడకశిర టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ తరపున నుంచి ఇంటికి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

సుభిక్ష, సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పల్లె బాట పట్టారు. ప్రజల ఆశీర్వాదం మాటున మంగళవారం మండల పరిధిలోని ఎర్రబొమ్మన హల్లి పంచాయితీలో పార్టీ ప్రచారాన్ని సుధాకర్ ముమ్మరంగా చేపట్టారు. ఎన్నికల నగర మోగక పోయిన రాజకీయంకు రాంరాం పలికి స్తబ్దతగా ఉంటూ వచ్చిన రఘువీరా అనూహ్యంగా హస్తిన పార్టీ పెద్దల మోచనతో ఎఐసిసి సభ్యులుగా బాధ్యతలు తీసుకోవడంతో నియోజకవర్గంలో స్ట్రెచ్చర్‌పై ఉన్న పార్టీకి ఆయువు వచ్చినంత పనయింది. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండుకొని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ నేతృత్వంలో పల్లె బాట పట్టి పాత కాపులను సంఘటితం చేసుకుంటూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి గడపగడప తడుతూ ప్రచారాన్ని సంధించుకొని ముందుకు సాగిపోతున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మంగళవారంపై బి.హల్లి గ్రామంలో 2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్నా నన్ను ఆశీర్వదించండని ప్రజలను కోరుతూ సాగారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రతి గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అండగా నిలవాలని కోరుతూ ప్రచారం అందుకొని ప్రజల్లో మమేకం అవుతూ వెళ్తున్నారు. ఈయన వెంట మండల అధ్యక్షులు మంజునాథ్, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయక్, బయ్యప్పరెడ్డి, దొడ్డయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలు

ధర్మవరం,నవంబర్ 28,ప్రభాతవార్త:



జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూల మాల వేస్తున్న దృశ్యం

పట్టణంలో ఎల్‌పి సర్కిల్ నందు గల పద్మావతి డిగ్రీ కళాశాల లో విద్యార్థినీలు జ్యోతిరావ్ పూలే 133వ వర్ధంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు.కాలేజ్ సర్కిల్‌లో జ్యోతిరావ్ పూలే విగ్రహానికి ప్రిన్సిపల్ మల్లికార్జున,అధ్యపక బృందం,విద్యార్థినిలు కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రిన్సిపల్ మల్లికార్జున మాట్లాడుతూ సమాజిక ఉద్యమకారులు బగుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే వర్ధంతి సమాజంలో కుల వివక్ష అంటరాని తనం పై పోరాటం చేసి వెనుక పడిని బడుగు బలహీన వర్గాలకు,హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంగ సంస్కర్త జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు.తొలుత కళాశాల నుండి ర్యాలీగా వెళ్లి విగ్రహం వద్ద వారి సతిమని సావిత్రి బాయ్ పూలేని కూడా స్మరించుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమ లో కర్సండెంట్ జగదీష్,అధ్యపకులు రామాంజనేయులు,కావ్య,శ్రీనివాసులు అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఉదుగూరులో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

అమరాపురం,నవంబర్ 28,ప్రభాతవార్త:



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

మండల పరిధిలో హాలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉదుగూరు గ్రామం నందు ఈ రాష్ట్రనికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ హనుమక్క ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎంపిపి ఈరన్న,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఈఓఆర్‌డి నాగమణి మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్ నాతథ్.జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,ఎంపిటిసి సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిదులు నాయకులు వైసిపి జండా ఆవిష్కరణ చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి చాలా అవసరమన్నారు.రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కోనసాగే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు.అనంతరం ఊదుగూరు సచివాలయం పరిధిలో ప్రజలకు అందే సంక్షేమ పథకాలు వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమక్షంలో డిస్‌ప్లే బోడ్డుపై ప్రచురించారు.ఇందులో గ్రామ కార్యదర్శి నరేష్ బాబు, నాయకులు,సచివాలయం కన్వీనర్ రాజప్ప,తిప్పేస్వామి,ఊదుగూరు శివ,ముద్దరాజు,శంకర్,గౌడ్,కాచీకుంట డిలర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధి కోనసాగాలంటే జగన్ మరోమారు సీయం కావాలి..!

**-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం గడేహోతూరు గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత వైసీపీ జండాను ఆవిష్కరించిన ఆయన సచివాలయంవద్ద సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేసే బోర్డును స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించి అక్కడ చేసిన సభలో ప్రసంగించారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అవినీత రహిత సుస్థిర పాలన అందిస్తున్నారని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు నేరుగా బ్యాంకు ఖతాల ద్వారా అందిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ నాయకత్వాన్ని బలపర్చి ఆయన్ను మరొకమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేంద్ర, ఎంపీటీసీ నాగలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పీఏసీఎస్ ఛైర్మెన్ సుధీర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం అందరి బాధ్యత

**-రిడ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మహేష్**

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త

ఎయిడ్స్ రహిత సమాజ ం నిర్మాణం అందరి బాధ్యతని రిడ్స్ స్వచ్ఛంధ సంస్థ మేనేజర్ మహేష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ అక్రమ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డలకు, రోగికి వినియోగించిన సిరెంజిలను ఇతరులకు వాడటం వలన సంక్రమిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ప్రేమతో చూసుకోవాలని వారిపట్ల వివక్ష కనబర్చవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మమత, ఐసీటీసీ కౌన్సిలర్ రవిప్రసాద్, అధ్యాపకులు ఖాధర్‌ఖాన్, శివ, రిడ్స్ సంస్థ సిబ్బంది కిరణ్‌కుమార్, వరలక్ష్మి, షకీలా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవడానికి డిసెంబర్ 15 చివరి అవకాశం..!

**-ఆపై ఇంటి స్థలం, ఇల్లు రద్దు అయినా మా బాధ్యత కాదని గుర్తుంచుకోండి-గృహ లబ్దిదారులతో ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి-సమావేశానికి హాజరైన మండల ప్రత్యేక అధికారి కుష్బూ కొఠారి**

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



సమస్యను వివరిస్తున్న గృహ లబ్దిదారు

ఇంటిస్థలం, ఇల్లు మంజూరైనా ఇప్పటి వరకు ఇంటి నిర్మాణాలు ప్రారంభించుకోని లబ్దిదారులకు చివరి అవకాశంగా డిసెంబర్ 15 వరకు గడువు ఇవ్వడం జరుగుతోందని ఆలోపు ఇంటి నిర్మాణాలు ప్రారంభించుకోకపోతే ఇంటి స్థలం, ఇల్లు రెండూ రద్దు అయినా మా బాధ్యత కాదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో మంగళవారం 'నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు' కార్యక్రమం కింద ఇంటిస్థలం, ఇల్లు మంజూరు అయినా ఇప్పటివరకు నిర్మాణాలు ప్రారంభించుకోని, వివిధ కారణాలతో అర్ధాంతరంగా నిర్మాణాలు నిలిపివేసుకున్న లబ్దిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యేతోపాటు మండల ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి, ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, జోగి వెంకటేష్, మాజీ ఎంపీపీ యం.చందా చంద్రమ్మ, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, ఏఈ హర్షవర్ధన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో ఇంటిస్థలం, ఇంటి పట్టా కోసం సుదీర్ఘ పోరాటాలు జరుగగా నేడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్నీ సమకూరినా ఇల్లు కట్టుకోం దని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా స్పందించకపోవడం సరైంది కాదన్నారు. నియోజకవర్గానికి 21 వేల గృహాలు మంజూరుకాగా అందులో 11వేల గృహాలులబ్దిదారులు కట్టుకోవడానికి ముందుకురాని కారణంగానేరద్దు అయ్యాయన్నారు. పట్టణానికి 3,500 పక్కాగృహాలు మంజూరు కాగా అందులో ఇప్పటివరకు 391 మంది కనీసం పునాదులు కూడా తవ్వుకోలేదన్నారు. కోర్టు కేసుల్లోవున్న పట్టాల సమస్యకు కూడా పరిష్కారం అయ్యేలా చూసి 560 మంది లబ్దిదారుల్లో 210 మందికి పట్టాలిచ్చామని త్వరలోనే మిలిగిన వారికి కూడా ఇస్తామని మరో 250 మంది లబ్దిదారులకు సంబంధించిన భూమి కోర్టు కేసులో ఉందన్నారు. ఉరవకొండకు మరో 2,500 ఇల్లు మంజూరు అవుతున్నాయని అందులో ఇంకా ఇల్లు కట్టుకుంటామనుకునే వారికి మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా, విద్యుత్ ఏఈ గురుమూర్తి, ఉపాధిహామీ ఏపీఓ విమల, వైకేపీ ఏపీఎం శివయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

**అనుగానిచోట స్థలాలిస్తే ఇల్లు ఎలా కట్టుకోవాలి :** తమకు ఎలాంటి సౌకర్యాలులేని, అనువుగానిచోట స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేశారని అక్కడ ఇల్లు ఎలా కట్టుకోవాలని పలువురు లబ్దిదారులు సమావేశంలో వాపోయారు. బాలికల గురుకుల పాఠశాల, చాబాల, హోతూరు రోడ్లలోని లేఅవుట్లలో వంకలు పారుతాయని అలాంటిచోట ఇల్లు నిర్మించుకోలేక పోతున్నామన్నారు. పలువురు లబ్దిదారులు తాము ఇల్లను నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని మీరే నిర్మించి ఇవ్వాలని కోరారు.

## రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత..!

**-గణనీయంగా తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు**

**-తెల్లవారుజామున కమ్ముకొంటున్న పొగమంచు**

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



కిటికిటలాడుతున్న గుంతకల్లు రోడ్డులోని టీ దుకాణం

చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతల్లో పెను మార్పులు చోటు చేసుకొంటున్నాయి. సాయంత్రం, తెల్లవారుజాము సమయాల్లో పొగమంచు కమ్ముకొంటోంది. ఉదయం 10 గంటలైనా సూర్యుడు మబ్బులోంచి బయటకు రావడంలేదు. చలి తీవ్రత నేపధ్యంలో టీ స్టాళ్లవద్ద జనం గుంపులు గుంపులుగా కనిపిస్తున్నారు. తెల్లవారుజామున సమయాల్లోనే రోడ్లపైకి వచ్చి ఆకుకూరలు, కూరగాయాలు, పాలు, పండ్లు అమ్మే చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇంటింటికీ తిరిగి వార్తా పత్రికలను చేరవేసే పేపర్ బాయ్స్ చలికి వణుకుతూనే తమ విధులు నిర్వహిస్తున్నారు. రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో కూలీలతో సేద్యం పనుల కోసం పొలాలకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. కాగా వాతావరణంలో మార్పుల కారణంగా నూటికి 60శాతం మంది జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతుండగా ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

## హరిజనోద్ధరణకు గట్టు వెంకటరమణప్ప చేసిన సేవలు చిరస్మరణీయం

**-125వ జయంతి వేడుకల్లో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు**

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

హరిజనోద్ధరణకు గట్టు వెంకటరమణప్ప చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్రాంత సీడీపీఓ యం. రామాం జినమ్మ, గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు పాల్తూరు ఆనందరాజ్, మీనుగ గోపాల్, కోనాపురం ఎర్రిస్వామి, మోపిడి వన్నూరుస్వామి తదితరులు అన్నారు. గట్టు వెంకటరమణప్ప 125వ జయంతిను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన గాంధీ హరిజన హాస్టల్ ముందుగల గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలు ఉన్నతస్థాయికు చేరుకోవాలని మహాత్మా గాంధీ స్ఫూర్తితో హరిజన పిల్లలకోసం హాస్టల్‌ను మొదలుపెట్టి వారికి మూడు పూటలా తిండిపెట్టి బట్టలు ఇచ్చారని కొనియాడారు. ఆయన ప్రారంభించిన హాస్టల్‌లో ఉండి చదువుకున్న ఎందరో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మీనుగ పెద్దన్న, లక్ష్మీనరసమ్మ, కింగూరి ఎర్రిస్వామి, మాదిగ ఎల్లన్న, పెద్దముష్టూరు ఓబన్న, సోమశేఖర్, ఇజ్రాయిల్, లత్తవరం చంద్రశేఖర్, టైలర్ సునీల్, చిన్నముష్టూరు ఆంజినేయులు, తొండ్లం సుభాష్, కొట్టాలపల్లి ఆంజినయ్య, కరకముక్కల రంజిత్, చాబాల వేణుప్రసాద్, నెరమెట్ల సుంకన్న, ప్యాపిలి తిప్పయ్య, ఎర్రిస్వామి, షేక్షానుపలింల రమేష్, తట్రకల్లు ఇజ్రాయిల్, గుర్రం రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పావగడలో వికాస భారత సంకల్ప యాత్ర అవగాహన ర్యాలీ

పావగడ, నవంబర్ 28 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న వివిధ బ్యాంకుల మేనేజర్లు

పావగడ పట్టణంలోని వివిధ బ్యాంకుల సిబ్బందితో మంగళవారం వికాస భారత సంకల్ప యాత్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కర్ణాటక బ్యాంకు ముందు ఖాతా దారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టి వాటిని బ్యాంకుల ముఖంగా ప్రజలకు అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి రైతుకు పంట రుణాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. బ్యాంకుల మూలంగా అందే ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మరోసారి కోరార. ఈ సందర్భంగా నాబార్డు బ్యాంక్ కీర్తి ప్రభ, కర్ణాటక బ్యాంకు మేనేజర్ సందీప్, కెనరా బ్యాంకు మేనేజర్, వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## వలసలు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్**

గుంతకల్లు టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త



రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్న సిపిఐ నాయకులు

రైతుల వలసలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ అన్నారు. మంగళవారం మండలంలోని ములకలపెంట గ్రామాన్ని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వలసలు వెళ్లిన రైతుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ ఒక్క ములకలపెంట గ్రామంలోనే 185 రైతు కుటుంబాలు వలసలు వెళ్లడం జరిగిందన్నారు. సత్యసాయి జిల్లాలో వలసలు వెళ్లే క్రమంలో 15 మంది రైతులు మృత్యువాతపడితే ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఒక్క ఎమ్మెల్యే గానీ, ఎంపి గానీ క్షేత్రస్థాయి పరిశీల నకు వెళ్లకపోవడం బాధాకరమన్నారు. రైతులు తీసుకున్న అన్ని రుణాలు మాఫీ చేసి ప్రతి ఎకరాకు 30 వేలరూపాయల చొప్పున పంటనష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పండ్లతోటలు నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. రైతులు వలసలు వెళ్లకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించి రోజుకు 200 రూపాయల కూలి ఇవ్వాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాముడుయల్, సిపిఐ పట్టణ కార్యదరి ్శ గోపినాథ్, నాయకులు కుళ్లాయప్ప, మల్లయ్య,నూర్‌మహమ్మద్, భాస్కర్, పాల్గొన్నారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని మంగళవారం వైకాపా ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి బాపూలే 133వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తిఆర్‌ఎస్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సర్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్లు వెంకటరమణ, ఖాజాఖాన్, వరదరాజులు, నాయకులు గురుప్రసాద్‌యాదవ్, నిర్మలారెడ్డి, హరినాథ్‌రెడ్డి, కోట వెంకటేష్, డిష్ అన్వర్, భీమలింగ, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గేట్స్ కళాశాలకు ఎన్‌బిఎ హోదా

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త



గుత్తి పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మకంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బిఎ) హోదా కల్పిస్తూ ఢిల్లీ వారు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హోదాను అరుదుగా కొన్ని కళాశాలలకు మాత్రమే కేటాయిస్తుంటారు. తద్వారా నాణ్యమైన విద్యను అభ్యసించిన విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కళాశాల ఎండి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా బాధ్యతాయుతంగా విద్యార్థులకు మెరుగైనవిద్యను అందించేందుకు కృషి చేస్తామని కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి పేర్కొన్నారు. కళాశాలకు ఎన్‌బిఎ హోదా రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## భార్యను నరికిన భర్త



గాయపడిన వివాహిత

గుత్తి, నవంబర్ 28 ప్రభాతవార్త

గుత్తి ఆర్‌ఎస్‌లోని దళితవాడలో నివాసం వుంటున్న దేవి అనే వివాహితను ఆమె భర్త రవి మంగళవారం తెల్లవారుజామున గొడ్డలితో నరికాడు. వివాహేతర సంబంధం కారణాలపై మనస్పర్థల కారణంగా అతను నిద్రిస్తున్న ఆమెపై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానిక చికిత్స అనంతరం అనంతపురంకు తరలించారు. సంఘటనా స్థలాన్ని సిఐ వెంకటరామిరెడ్డి పరిశీలించారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సి వుంది.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

రొద్దం, నవంబర్ 28 ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సిపి జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల పరిధిలోని దొడగట్ట పంచాయితీ సచివాలయంలో నిర్వహించారు. అలాగే జగన్ అందించిన సంక్షేమ కార్యక్రమాల లబ్దిదారులకు అందించిన నగదు బదిలీ చేసిన డిస్‌ప్లే బోర్డును ఎంపిపి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తరువాత వైఎస్ఆర్‌సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, రాజారెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ రవిశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచు వనజా, యంపిటిసి బాలాజీ, సురేష్, ముత్యాలు, సంజీవరెడ్డి, యంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఈఓఆర్డి కేశవరెడ్డి, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

05ATP28_05ATP28.qxd 29-11-2023 AM 12:06 Page 1



# వెనుకబడిన వర్గాల ఆరాధ్య దైవం మహాత్మా పూలే

## - బిసి వర్గాలకు అండగా నిలబడేది టిడిపినే - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

వెనుకబడిన వర్గాల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిరావు పూలే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మహాత్మా జో ్యతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి కందికుంట వెంకట ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కందికుంట మీడియాతో మాట్లాడుతూ.. మహాత్ముడు పూలే దేశంలో వెనుకంబడిన వర్గాల గురించి ఆలోచించి విద్యతోనే మార్పు వస్తుందని, మహిళల్లో విద్యా చైతన్యం తీసుకొస్తేనే ఆర్థిక అసమానతలు లేని సమాజం వస్తుందని, ఆలోచన చేసిన యజ్ఞాన్ని అందరూ కూడా ఆదర్శంగా తీసుకుంటున్న పరిస్థితి దేశ వ్యాప్తంగా చూస్తున్నామని తెలిపారు. ఆయనను చూసినప్పు డల్లా చేసిన కృషి ఆశయాలు గుర్తుకు రావాలన్నారు. ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 75 సంవత్సరాల తర్వాత ఇప్పటికీ అణచి వేతకు గురవుతున్నారని, ఇటువంటి పిరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రత్యేకించి వెనుకబడిన వర్గాలలో చాజకీయ చైతన్యం వచ్చిందంటే అది టీడీపీ స్థాపనతోనే నందమూరి తారక రామారావు ఆలోచనలతోఏ అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజకీయంగా ముందుకు వచ్చామంటే చట్ట సభల్లో ప్రాతి నిధ్యం వహించా మంటే స్వర్గీయ నందమూరి తార రామారావు అని తెలిపా రు. అంతే స్థాయిలో చంద్రబా బునాయుడు, పెద్ద ఎత్తున చట్ట సభల్లో వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఆర్థిక అసమర్థలను, రాజకీయ అసమర్థలు లేని సామ్రాజ్యం రావాలంటే కచ్చితంగా ఆ దిశగా అడుగులు వేస్తున్నటువంటి నాయకుడు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అడ్డగోలుగా బిసి వర్గాల అణచివేతకు గురిచేస్తూ అసహ్యంగా మాట్లాడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన తర్వాత బిసి రక్షణ చట్టం రూపొందించి అమల్లోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

# నేడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, పంటి వైద్య శిబిరం

ఓబుళదేవరచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త : రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నేడు(బుధవారం) కొండకమర్లలో ఉచిత కంటి ఆపరేషన్లు మరియు పంటి చికిత్స వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఛైర్మెన్ రమేష్, ఇన్నర్ వీల్ క్లబ్ ఐఎస్ఓ రాజేశ్వరిలు ఒక ప్రకటనలో తెలియచేశారు. కీర్తి శేషులు డాక్టర్ రామాంజినేయులు, విజయలక్ష్మి మరియు శ్రీరాముల జ్ఞాపకార్తం బెంగళూరు శకంర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఆషా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విక్రమ్ టీం పర్యవేక్షణలో కొండకమర్లలోని ప్రతిమా స్కూల్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఖర్చులతో భోజనం, వసతి సౌకర్యం కల్పించి బెంగళూరు శంకర కంటి అసుపత్రిలో కంటి ఆపరేషన్లు, కళ్లలో లెన్స్ అమర్చడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమగు వారు ఫోన్ నెంబర్, ఆధార్, రేషన్ లేదా ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాల న్నారు. చికిత్స అనంతరం కొండకమర్లకు తిరిగి చేరవేస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ విధానాలలో విప్లవాత్మకమైన మార్పులు - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

నంబులపూలకుంట, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామ సచివాలయం పరిధి నందు నిర్వహించిన కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి తర్వాత ప్రభుత్వ విధి విధానాలలో ఎనోన విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చార న్నారు. జగనన్న తీసుకొచ్చిన మార్పులను ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపను సందర్శించిన సమయంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మార్పులను వివరించాలన్నారు. జగనన్నకు ప్రనజల యొక్క మద్దతును సేకరించేందుకు ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండల అధికారులు, వైస్ ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్‌లు, జెసిఎస్ ఇన్‌చార్జులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని స్వాగతం పలుకుతున్న ప్రజలు, నాయకులు,

# న్యాయస్థానం చెప్పినా తనిఖీల పేరిట వేధిస్తున్నారు -ఉపాధి గుత్తేదారులు

ముదిగుబ్బ, నవంబర్ 28 ప్రభాతవార్త

దాదాపు 5 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వంలో ఉపాధి హామి పథకం కింద నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణం పనులకు బిల్లులు చెల్లించాలని గతంలో న్యాయస్థానం, రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించినా నేటికి బిల్లు బకాయిలు చెల్లించక తనిఖీల పేరిట వేధిస్తున్నారని ఈ నేపథ్యంలోనే మంగళవారం సైతం తనిఖీల పేరిట క్వాలిటీ కంట్రోలర్, వివిధ శాఖల ఇంజనీర్లు పనులు తనిఖీకి వస్తున్నట్లు నోటి మాటగా సమాచారం ఇవ్వడం దారుణమని గుత్తేదారులు లింగానాయుడు, దేవేంద్రనాథ్‌రెడ్డి, నారాయణస్వామి, రామ్మోహన్‌లు వాపోయారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి హామి పథకం కింద మండలంలోని పెద్దచిగుళ్లరేవు, దొరిగిళ్లు, ఈదలపల్లి, బూదనాంపల్లి, గుంజేపల్లి, మంగళమడక పంచాయతీల పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేశామని ప్రభుత్వం మారడంతో వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించక వేధించడంతో తప్పని పరిస్థితుల్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. పనులు సక్రమంగా జరగలేదని ప్రభుత్వం న్యాయస్థానం దృష్టికి తేవడంతో పనుల నాణ్యత, పనుల కొలత, తదితర వివరాలు పరిశీలించాలని న్యాయస్థానం తెలపడంతో సంబంధిత అధికారులు పరిశీలించి సక్రమంగా వున్నట్లు నివేదికలు ఇవ్వడం జరిగిందని దీంతో న్యాయస్థానం గుత్తేదారుల బిల్లులు చెల్లించాలని ఆదేశించడంతో 80 శాతం బిల్లులు మంజూరు చేశారని మిగిలిన 20 శాతం నిధులు పనుల పరిశీలన అనంతరం అందచేస్తామని తెలిపి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి తనిఖీల పేరిట వేధిస్తూ తమకు అందాల్సిన బిల్లుల సొమ్ము 6 శాతం వడ్డీతో కలిపి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించినా నేటికి సొమ్ము చెల్లించక వేధిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 80 శాతం బిల్లులు మంజూరు చేశారని 20 శాతం నిధులు వడ్డీ సొమ్ము చెల్లించాల్సి వుందన్నారు. మంగళవారం సైతం పనుల పరిశీలనకు వస్తున్నట్లు గుత్తేదారు లకు అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం కక్షసా ధింపుచర్యన్నారు. మారిన ప్రభుత్వ నిబంధనల మేరకు గుత్తేదారుల వినతి మేరకు వారి నుండి వ్రాతపూర్వక ఫిర్యాదు తీసుకున్నామని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేస్తామని అధికారులు విలేకరులకు తెలియచే శారు. ఇప్పటికైనా ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు చేపట్టకుండా గుత్తేదారులకు రావాల్సిన బిల్లులు న్యాయస్థానాన్ని గౌరవించి ప్రభుత్వ అధికారులు బిల్లులు చెల్లించాలని గుత్తేదారులు కోరారు. తనిఖీ పేరిట క్వాలిటీ కంట్రోల్ అధికారి నాగశేఖర్, ఎఇ జగదీష్, ఎఇ లక్ష్మీనారాయణ, మండల ఇంజనీర్ రవీంద్ర, మండల రిటైర్డ్ ఇంజనీర్ పండరీనాథ్, తదితరులు హాజరయ్యారు.



తనిఖీల పేరుతో సిసి రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

# జగన్ అన్న అంటేనే అభివృద్ధి- ఎమ్మెల్యే

గాండ్లపెంట, నవంబర్ 28,ప్రభాతవార్త: గాండ్లపెంట మండలం సోమయాజులపల్లి గ్రామ సచివాలయం పరిధి నందు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివిజిసిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత తన తండ్రి మహనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపించారని, అభివృద్ధి అంటే జగన్‌మోహన్‌రెడ్డి అన్నట్టుగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టారన్నారు. వారిని ప్రజలు అందరూ అశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల అధికారులు, వైస్ ఎంపిపిలు. కో అప్షన్ సభ్యులు, ఎంటిపిసిలు, మండల కన్వీనర్‌లు, జెసిఎస్ ఇంచార్జులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతి నిదులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ భూత్ మేనేజన్లు, సచివాల కన్వీనర్లు, గృహసారదులు, కన్వీనర్లు, సంబందిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# వైసిపి నాయకునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

గాండ్లపెంట, నవంబర్ 28, ప్రభాతవార్త: గాండ్లపెంట మండలం తూపల్లికి చెందిన వైసిపి నాయకుడు పోరెడ్డి ఓబులరెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న కరిది ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి వారి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యు లను పరామర్శిం చారు. ఎమ్మెల్యేతో పాటు స్థానికి ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పరిమర్శించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పివీ.సిద్ధారెడ్డి

# నేడు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంను విజయవతం చేయండి

గాండ్లపెంట, నవంబర్ 28, ప్రభాతవార్త: గాండ్లపెంట మండలంలోని వేపరాళ్ల సచివాలయం నందు ఏపికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివీ సిద్ధారెడ్డి హాజరుకానున్నారు. కావున మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మాజీ ఎంపి జెస్సి దివాకర్‌రెడ్డి యాడికి మండలంలో విస్తృత పర్యటన

యాడికి, నవంబర్ 28 ప్రభాతవార్త

యాడికి మండలంలో మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లోకేపల్లి లింగేశ్వరరెడ్డి కుమార్తె నాగలక్ష్మి, చెన్నకేశవరెడ్డిల వివాహ రిసెప్షన్‌కు హాజరూ వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చింతలాయపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఓబులరెడ్డి తల్లి గంగమ్మ (80) మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో బూత్ కన్వీనర్ల సమావేశానికి హాజరై బూత్ కన్వీనర్లకు పలు సూచనలు చేశారు. బూత్ కన్వీనర్లు ప్రతి ఇళ్లు తిరిగి మినీ మేనిఫెస్టో పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు జాబితాను పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే తొలగించి అర్హులైన వారిని కొత్త ఓటరుగా చేర్చాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవికుమార్‌రెడ్డి, విక్రమ్, బయపరెడ్డి, శరభారెడ్డి, రామ చంద్రారెడ్డి, మోపిరెడ్డి, రాజారెడ్డి, నీలకంఠారెడ్డి, గండికోట లక్ష్మణ్, యాడికి మండల టిడిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న జె.సి దివాకర్‌రెడ్డి

# చట్టాన్ని అతిక్రమిస్తే తాట తీస్తా

## - అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి

యల్లనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

చట్టాన్ని అతిక్రమిస్తే తాట తీస్తానని అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని 85 నిట్టూరు, మేడికుర్తి గ్రామాల మధ్య జరిగిన ఘంషణలో వ్యక్తి మృతి చెందిన సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల్లో డిఎస్‌పి పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ ఏవైనా సమస్యలు వుంటే పోలీసుల దృష్టికి తీసుకరావాలని అలా కాకుండా చట్టాన్ని అతిక్రమించ రాదన్నారు. అందరూ కలిసి మెలిసి వుండాలే తప్పా చిన్న సమస్యలకు గొడలు పడడం మంచిదికాదన్నారు. ఈ రోజు జరిగిన ఘర్షణలో నాగార్జున అనే వ్యక్తి చనిపోయాడని ఆయన భార్య పిల్ల పరిస్థితి ఎంత దారుణమని కావునా సమస్యలు వుంటే పరిష్కరించుకోవాలే కానీ ఇలా చేయరాదన్నారు. గ్రూప్ రాజకీయాలు చేయడం వంటివి మానుకోవాలని అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది వున్నారు.



గొడవ జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి శివారెడ్డి

# డ్రైనేజి సమస్య పరిష్కారం

యాడికి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రాఘవేంద్రకాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక కాలనీకి సరైన డ్రైనేజి వ్యవస్థ లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఎంపిపి ఎన్నికల సమయంలో ఎంపిపి బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడును కాలనీవాసులు తమ కాలనీలో డ్రైనేజి సమస్య గురించి వివరించారు. సమస్యను సావదానంగా విన్న బొంబాయి రమేష్‌నాయుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. గత పది రోజులుగా డ్రైనేజి అంత తొలగించి మంగళవారం బొంబాయి రమేష్‌నాయుడు చేతుల మీదుగా డ్రైనేజి పనులు ప్రారంభించారు. కాలువ పని పూర్తి చేయడానికి దాదాపు 40 లక్షల రూపాయల వరకు వ్యయం అవుతుందని ఇఓఆర్‌డి వెంకటేశ్వర్లు తెలిపారు. సమస్య పరిష్కారం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిపి ఉమాదేవి, రమేష్‌నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎర్రిస్వామి, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, గొద్దుమర్రి రామమోహన్, వార్డు మెంబర్లు పేరం పరమేశ్వర్‌రెడ్డి, దాసరి శ్రీధర్, మిద్దె నరేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, కాంట్రాక్టర్లు జె.సి నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీనివాసపురంలో వున్న శ్రీశివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి గురుప్రసాద్ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సిద్ధవటం సాయి భాస్కర్‌రెడ్డి, సుబ్బలక్ష్మిల పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు ఈ అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశా రు. అనంతరం వృద్ధులు వారిని ఆశీర్వదిసూ్త ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

# ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, దూదేకుల బాబయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబయ్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరకు ఆయన కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుబావుడు పూలే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ, వక్ఫ్‌బోర్డు సెక్రటరీ బాబా, కౌన్సిలర్లు చిన్న నాగిరెడ్డి, రాఘవేంద్ర, వైసిపి నాయకులు కుమార్, సూర్యప్రభాకర్‌బాబు, రామశేఖర్, గురుప్రసాద్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బాబయ్య, తదితరులు

# సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలేకు ఘననివాళి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక సిపిఐ నాయకులు ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా సిపిఐ నియోజక వర్గం కార్యద ర్శి రంగయ్య మాట్లాడ ుతూ మహా త్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని తాడిపత్రిలో ఏర్పాటు చేయడం సంతోష ంగా వుందన్నారు. జ్యోతిరావుపూలే బడుగు, బలహీన, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూల న, దిగువ కులాల ప్రజలకు సమ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నారాయణరెడ్డి, నియోజకవర్గ ం కార్యదర్శి విటి రామాంజినేయులు, తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య, పెద్దపప్పూ రు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, నాయకులు ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద సిపిఐ నాయకులు

# ర్యాలీలో పాల్గొన్న వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తాడిపత్రి నాయకులు



ర్యాలీలో పాల్గొన్న తాడిపత్రి నాయకులు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అనంతపురం, సత్యసాయి జిల్లాల ఇన్‌చార్జ్ మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని అనే కార్యక్రమంలో తాడిపత్రి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గంగలకుంట కేశవరెడ్డి, పట్టణాధ్యక్షులు కాశీమనోజ్‌లు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో వేలాది మంది విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలో అన్న ఆవశ్యకత గురించి వివరించారు.

# పొలం హద్దుల కోసం ఘర్షణ - ఒకరు మృతి

యల్లనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని నిట్టూరు, మేడికుర్తి మధ్యలో పొలం వద్ద హద్దుల విషయంలో జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. నిట్టూరుకు చెందిన వెంకటరెడ్డి పొలం వద్ద కంచె వేసుకుంటూ వుంటే మేడికుర్తికి చెందిన నాగార్జున తన పొలంలోకి కంచె వస్తుందని ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో మేడికుర్తికి చెందిన నాగార్జున తలపై నిట్టూరు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి గడ్డపారతో బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన నాగార్జునను చికిత్స నిమిత్తం తాడిపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో వ్యక్తి కంబగిరికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన నాగార్జున

# వెన్నపూసపల్లి సచివాలయంలో ఏపికి జగనే ఎందుకు కావాలి



సంక్షేమ పథకాల పోస్టర్లను అందచేస్తున్న జెడ్‌పిటిసి

యల్లనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని వెన్నపూసపల్లి గ్రామ సచివాలయంలో మంగళ వారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమా న్ని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనలో పేద మధ్యతరగతి కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నా రన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాబు, వైకాపా నాయకులు హరిచంద్రారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జె.సి నామస్మరణ కోసమే అధికారపార్టీ బస్సుయాత్ర

## - టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో జె.సి నామస్మరణ కోసమే అధికార పార్టీ బస్సుయాత్ర చేపట్టిందని టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జె.సి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన పథకాల గురించి వివరించాల్సింది పోయి సభ ఆద్యంతం జె.సి ప్రభాకర్‌రెడ్డి నామస్మరణతోనే సరిపోయిందన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి నియోజకవర్గంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చేసింది ఏమి లేదని నేరుగా చెప్పుకోలేక ప్రభాకర్‌రెడ్డిని దూషిస్తే ఏదో సమావేశాన్ని జరిపేయవచ్చన్న పంథాలో ఆలోచించారన్నారు. వేదికపై వున్న మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఆయన ప్రసంగాన్ని కనీసం వినడానికి కూడా ఆసక్తి చూపలేదంటే ఆయన మాట్లాడిన దానిలో విషయం లేదన్నది స్పష్టమైందన్నారు. వైసిపి పార్టీని గాని, ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గాని తాడిపత్రి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున

# సొంత ఖర్చుతో బోర్లు వేయించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలోని పలుచోట్ల ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో స్పందించిన మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో బోర్లు వేయించి ప్రజల దాహం తీర్చారు. దీంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తూ జె.సి వున్నంత వరకు ఎవరికి ఇబ్బంది లేకుండా పోయిందని ఇప్పుడు నీటి సమస్య తలెత్తడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డికి విన్నవించడంతో పలుచోట్ల బోర్లు వేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



బోర్ వేస్తున్న దృశ్యం

# నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని చుక్కలూరు గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు విశ్వనాథ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి చేరుకుని విశ్వనాథ్ మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశ్వనాథ్ కుటుంబానికి ఎమ్మెల్యే సానుభూతి వ్యక్తం చేశారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# డిప్యూటి డిఇఒను కలిసిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

నూతనంగా డిప్యూటి డిఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవిని మంగళవారం తాడిపత్రి పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఇందులో భాగంగా ప్రైవేటు పాఠశాలలు పడుతున్న ఇబ్బందుల గురించి వారు డిప్యూటి డిఇఒకు వివరించారు. ఇందుకు ఆమె స్పందిస్తూ సమస్యలు ఏమున్నా త్వరలోనే పరిష్కరిస్తామని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో మౌర్య స్కూల్ కరస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు, కిడ్స్ కేవ్ పాఠశాలల అధినేత సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటి డిఇఒకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

# యువతకోసమే యువగళం

## - టిడిపి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

అమడగూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్‌లో మంగళవారం టిడిపి నాయకులు బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఇంటింటికి తిరుగుతూ టిడిపి అమలు చేయనున్న 6 పథకాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. రాష్ట్రంలో నిరు ద్యోగ యువత కోసమే యువగళం పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి అసమర్థ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేసేం దుకు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇందుకు యువతీ యువకులు ఎంతో కీలకమని రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు యువత, మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు, బూత్ కన్వీనర్ డైరీ శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ డీలర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఆపరేటర్ చిన్నరెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందచేస్తున్న టిడిపి నాయకులు

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

యల్లనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలో బుధవారం శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు పర్యటించనున్నట్లు ఎంపిడిఒ వీరాజు తెలిపారు. ఈ సందర్భ ంగా మండలంలోని పెద్దమల్లేపల్లి గ్రామంలో నూతన సచివాల యం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా కల్లూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లను ప్రారంభిస్తారన్నారు. అలాగే చింతకాయమంద గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, బిటి రోడ్డును ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం మండలంలోని బొప్పేపల్లి, కూచివారిపల్లిలో జరుగు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొంటా రన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.



ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి



ఆలూరు సాంబశివారెడ్డి

